బీఆర్ఎస్ గెలుపు..
భద్రాచలానికి మలుపు

ఎన్నికల ఇన్‌చార్జ్ తాతా మధుసూదన్

భద్రాచలం, అక్టోబర్ 20: బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపుతో భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి విషయంలో మలుపు తిరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. పార్టీ గెలుపు కోసం ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భద్రాచలం పట్టణంలోని ప్రముఖులను వారి ఇళ్ల వద్ద కలుసుకుని, బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సహకరించాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్‌ను ఆయన ఇంటి వద్ద కలిశారు. విపక్ష ఎమ్మెల్యేల హయాంలో భద్రాచలం ఏమాత్రం అభివృద్ధి సాధించలేదని అన్నారు. ఈసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే.. తప్పకుండా మార్పు కనిపిస్తుందని, అభివృద్ధి విషయంలో నియోజకవర్గం మలుపు తిరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట గూడపాటి శ్రీనివాస్, నరసింహమూర్తి, కల్లూరి వెంకటేశ్వరరావు, ఆకోజు సునీల్, మారెడ్డి గణేష్ తదితరులు ఉన్నారు.

రావులపల్లి రాంప్రసాద్‌తో తాతా మధుసూదన్

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 20: భద్రాద్రి దివ్యక్షేత్రం అంతరాలయంలో మూలవరులకు అర్చకులు శుక్రవారం సర్వాంగ స్వర్ణ కవచాలను ధరింపజేశారు. స్వామి వారి నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో కల్యాణం నిర్వహించారు. హాజరైన దంపతులకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

ఊరు వెళుతున్నారా.. పోలీసులకు తెలపండి

పరితోశ్ పంకజ్, ఏఎస్పీ

భద్రాచలం, అక్టోబర్ 20: 'దసరా పండుగకు ఊరు వెళుతున్నారా..! అయితే, స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా సమాచారం ఇవ్వండి' అని, భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్ కోరుతున్నారు. ఆ మేరకు ఆయన శుక్రవారం ప్రకటన చేశారు. ఊరు వెళ్లే ముందు మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తెలుసుకోవాల్సిన విషయాలను ఇలా వివరించారు.

జర జాగ్రత్తండోయ్..

- చిత్తు పేపర్లు, ఖాళీ సంచులు ఏరుకునే వారు మీ ఇంటి పరిసరాల్లో తిరుగుతున్నప్పుడు గమనించండి. పాత పేపర్లు-పుస్తకాలు/ప్లాస్టిక్-ఇనుప సామాన్లు కొంటామని వాచ్చే వారిపై కూడా నిఘా పెట్టండి. ఎందుకంటే.. దొంగతనం చేసేందుకు ఏయే ఇళ్లు అనుకూలంగా ఉంటాయో కనిపెట్టేందుకు దొంగలు ఇలా వివిధ రూపాల్లో వస్తుంటారు. పగటి పూటంతా ఇలా తిరుగుతారు, రాత్రి వేళ దొంగతనాలు చేస్తుంటారు.
- రాత్రి వేళ ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే.. వారిని ప్రశ్నించండి, వివరాలు అడగండి. అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి.
- ఇంటికి తాళం వేసి ఊరు వెళ్తున్నట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలపండి. పోలీసులు మీ ఇంటి చుట్టుపక్కల నిఘా వేస్తారు.
- ఇంట్లోని విలువైన వాటిని (నగదు/నగలు) పక్కింటి వారికి ఇచ్చి వెళ్లవద్దు. వాటిని బ్యాంక్ లాకర్లలో దాచుకోండి.
- ఇంటిని కనిపెడుతూ ఉండాలని ఇరుగు పొరుగు వారికి చెప్పడం మర్చిపోవద్దు.
- ఇంటికి తాళం వేసి ఎక్కువ రోజులు బయట ఉండకండి. సాధ్యమైనంత త్వరగా తిరిగి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకోండి.
- ఇంట్లో వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు మాత్రమే ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అపరిచితులు ఏదో ఒక పంకతో వచ్చి, మాటలతో మాయపుచ్చి/మత్తు మందు చల్లి/ఆయుధాలతో బెదిరించి దోచుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే, అపరిచితుల తో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాళ్లను నమ్మి రానివ్వొద్దు.
- మీ కాలనీల్లో మీకు మీరే (ప్రధానంగా యువత) దళాలుగా రాత్రి గస్తీ తిరగండి.

ఏదేని అత్యవసర పరిస్థితి ఏర్పడినా, సమాచారం ఇవ్వాలనుకున్నా 100కు డయల్ చేసి చెప్పండి, మీ సమీప పోలీస్ స్టేషన్‌లో కూడా సమాచారం ఇవ్వొచ్చు.

చదువుల తల్లికి పూజలు

చర్ల: త్రికూట ఆలయంలో భక్తులు

చర్ల: అన్నదాన కార్యక్రమంలో భక్తులు

భద్రాచలం, అక్టోబర్ 20: పట్టణంలో దసరా మండపాల్లో అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. మండపాల్లో భక్తులు పూజలు చేశారు. చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు.

చర్ల, అక్టోబర్ 20: శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజైన శుక్రవారం సరస్వతీ అమ్మవారి అవతారంలో దుర్గామాత దర్శనమిచ్చారు. స్థానిక త్రికూట దేవాలయం, వివిధ వాడల్లోని మండపాల్లో భక్తులు పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారు శనివారం లలితాత్రిపుర సుందరి అవతారంలో దర్శనమిస్తారు.

పర్ణశాల, అక్టోబర్ 20: పర్ణశాల ఆలయంలో అమ్మవారు ఆరవరోజు శుక్రవారం ఐశ్వర్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు.

రామయ్య సేవలో సీసీఎఫ్ జైస్వాల్

రామాలయంలో జైస్వాల్ దంపతులు

భద్రాచలం, అక్టోబర్ 20: భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారిని శుక్రవారం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(సీసీఎఫ్) జైస్వాల్ దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ధ్వజ స్తంభం వద్ద నమస్కరించుకుని అంతరాలయంలో మూలవరుల వద్ద పూజలు చేశారు. భద్రుని కోవెలను, లక్ష్మీతాయారమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి సన్నిధిలో అర్చకులు వేదాశీర్వచనం, ప్రసాదాలు, శేష వస్త్రాల ను అందజేశారు. ఆలయ అధికారులు లింగాల సాయిబాబా, హనుమశ్చాస్త్రి, అటవీ అధికారి ఉపేంద్ర పాల్గొన్నారు.

NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one **Smt.Komarraju Aruna,** w/o Veerababu, aged : 46 years; occ: House wife; R/o: H.No.1-64, Ramalayam Street, Annapureddipally Village and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against her property shown below as surety for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

All that the open plot No.1 in Sy. No.1542, to an extent of 152.22 Sq.yards or 127.25 Sq. Meters situated at Sujathanagar village and GP, Sujathanagar Mandal, Bhadradri Kothagudem district, SRO Kothagudem, bounded by: **East:** 24 feet width Road, **West:** Place of others, **North:** Place of others, **South:** Plot No.2

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278

Kothagudem
Dt: 14-10-2023

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 20: మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎస్) సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు పతకాలు అందించారు. ఈ నెల 25న సూర్యాపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు 30 మంది ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మహీధర్ తెలిపారు.

బతుకమ్మ సంబురాలకు ఏర్పాట్లు

బతుకమ్మ ఘాట్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ

పాల్వంచ, అక్టోబర్ 20: పాత పాల్వంచలోగల చింతలచెరువు, వికలాంగుల కాలనీలోని రాతిచెరువు బతుకమ్మ ఘాట్ల వద్ద ఈ నెల 22న నిమజ్జనానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. పారిశుధ్య సిబ్బంది శుక్రవారం శుభ్రం చేశారు. వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నారు.

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20: శ్రీనగర్ కాలనీలోని మొర్రేడు వాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం పరిశీలించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ కోనేరు పూర్ణచందర్‌రావు, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్, వార్డు మెంబర్ వట్టికొండ సాంబశివరావు, సీఐలు కరుణాకర్, మురళి, ఎస్సై జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రణాళికతోనే పరిష్కారం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 20 : మండల సర్వ సభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రణాళికను రూపొందించుకున్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలరాజు మాట్లాడుతూ.. విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖ తదితర వాటి పై ఉన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. త్వరలోనే వాటి పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారి సతీశ్, ఎంఈవో పిల్లి శ్రీనివాస్‌రావు, ఎక్సైజ్ ఎస్సై, విద్యుత్ శాఖ ఏఈ రాము తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు రావాలి

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 20 : నవంబర్ 1న ఇల్లెందు నియోజకవర్గంలోని బొజ్జాయిగూడెం పంచాయతీ మొట్లగూడెం వెళ్లే రహదారిలోని మదర్సా వద్ద నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు భారీగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని బీఆర్ఎస్ నాయకుడు బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొట్లగూడెంలో సభాస్థలి, హెలీప్యాడ్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేసి బీఫామ్ అందించి మరోసారి ఎమ్మెల్యేగా బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం ఇల్లెందుకు సీఎం కేసీఆర్ వస్తున్నారన్నారు. డీఎస్పీ రమణమూర్తి, సీఐ కరుణాకర్ నేతృత్వంలో బందోబస్తు, ఉంటుందన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.